తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

బోనాల ఉత్సవాల్లో లక్ష్మారెడ్డి, తదితరులు

కందుకూరు, ఆగస్టు 29 : తెలంగాణ సంస్కృతి , సంప్రదాలకు ప్రతీక బోనాలని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గూడూరు, కొత్తగూడ, పులిమామిడి, దన్నారం గ్రామల్లో గురువారం జరిగిన బోనాల ఉత్సవాల్లో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం బోనాల పండగకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, బొక్క సంజీవరెడ్డి, బొక్క భూపాల్‌రెడ్డి, సొడపు శేఖర్‌గౌడ్, బొక్క దామో దర్‌రెడ్డి, వినోద్‌చారి, బొక్క సంజీవరెడ్డి, బొక్క నరేందర్‌రెడ్డి, కుమ్మరి కృష్ణయ్య, బొక్క దేవేందర్‌రెడ్డి, శంకర్‌గౌడ్, కుమ్మరి అంజయ్య, ఎండీ ఖదీర్, సామ పాండురంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ఎండీ అజ్జల్ బేగ్, అందుల సత్యనారాయణ, పాండుగౌడ్, ముత్యంరెడ్డి , రాజశేఖర్‌రెడ్డి, శివ్వారెడ్డి, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.అలాగే.. రంగారెడ్డి జిల్లా బేజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ బొక్క జ్యోతి, మాజీ సర్పంచ్ సాద మల్లారెడ్డి, నరేశ్, హన్మంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మాజీ వైఎస్ ఎంపీపీ సంధ్యాదామోదర్‌గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రశాంతి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వెంకటాచారి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అమ్మవారిని దర్శించుకొని పూజలను నిర్వహించారు.

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి..

- మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతితప్పనిసరి..
- సౌత్-ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- హయత్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య

వినాయక మండపాల నిర్వాహకుల సమావేశంలో ప్రసంగిస్తున్న సౌత్-ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్

సైదాబాద్, ఆగస్టు 29 : వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సౌత్-ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ అన్నారు. గురువారం రాత్రి సైదాబాద్‌లో ఏర్పాటు చేసిన సౌత్‌ఈస్ట్ జోన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వినాయక మండపాలను ఏర్పాటు చేసే వారందరూ పోలీసుల అనుమతులు తీసుకోవాలని, రోడ్లపై ఏర్పాటు చేస్తే వాహనదారులకు, ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసుల అనుమతి తీసుకున్న మండపాల వద్ద పోలీసుల భద్రత కల్పించనున్నామని, మండపాల ఏర్పాటుకు సంబంధించిన సమాచారం, అనుమతులకు సంబంధించిన ఫారాలను నిర్వాహకులకు పంపిణీ చేయాలని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ స్వామి, సైదాబాద్ డివిజన్ ఏసీపీ వెంకన్న నాయక్, ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్, ఎస్సైలు, వినాయక మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలపై నిర్వహించిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య

ఎల్బీనగర్, ఆగస్టు 29 : హయత్‌నగర్ సర్కిల్ పరిధిలోని వినాయక ఉత్సవాలను ఘనంగా, విజయవంతంగా జరుపుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని హయత్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య కోరారు. గురువారం హయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులతో వినాయక ఉత్సవాల నేపథ్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణపతి నిమజ్జనం సాగే ప్రధాన రహదారుల్లో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులకు, చెట్లకు ట్రీమింగ్ చేయాలని హార్టికల్చర్ విభాగం అధికారులకు, వీధిలైట్లకు మరమ్మతులు చేపట్టాలని, చెరువులు, వినాయక మండపాలు, బేబీ పాండ్ల వద్ద పారిశుధ్య పనులు నిరంతరం చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వినాయక మండపాల పరిసర ప్రాంతాల్లో ఎంటమాలజీ విభాగంవారు ఆంటీ లార్వా ఆపరేషన్లు, దోమల నివారణ ఫాగింగ్ చేపట్టాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో మెట్రో వాటర్‌వారు మంచినీటి సరఫరా చేయాలని, వినాయక ఉత్సవాలు మొదలు వినాయక నిమజ్జనం వరకు పోలీసులు శాంతిభద్రతలను పర్యవేక్షించాలని, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని ట్రాఫిక్ అధికారుల ను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల అరుణ, కొప్పుల నర్సింహారెడ్డి, నవజీవన్ రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి , ఈఈ రమేశ్‌బాబు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



కొత్తగూడలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, తదితరులు

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

కందుకూరు, ఆగస్టు 29 : అమ్మవారు ప్రజలను చల్లంగా చూడాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోరారు. మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో గురువారం ఆమె.. పోచమ్మ బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బోనాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తిక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, బొక్క ప్రతాప్‌రెడ్డి, దేశం క్రిష్ణారెడ్డి, సురుసాని సుదర్శన్‌రెడ్డి, తల్లోజు లక్ష్మణాచారి, లక్ష్మయ్య, ఎండీ అంజద్, ఎండీ గౌస్, పిట్టల యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువులు, కుంటలను పరిరక్షించాలి

ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

బడంగ్‌పేట్, ఆగస్టు 29 : మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గ్రామంలో చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురయ్యాయని, దేవతగుట్ట పరిసర ప్రాంతాల్లో సుమారు రెండు ఎకరాలకు పైబడి కబ్జాకు గురైందని.. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గడ్డం వెంకటేశ్, రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధికార ప్రతినిధి రవిమాదిగ, గిరీశ్, సుధాకర్, చందులు గురువారం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. పాత గ్రామ పంచాయతీ తీర్మానాలతో లేఅవుట్‌లు సృష్టించి పర్మిషన్లు ఇచ్చారని తెలిపారు. వీటిపై విచారణ జరిపించి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఎమ్మెల్యేను కోరారు.

విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య

మలక్‌పేట, ఆగస్టు 29: దివ్యాంగ యువతీ యువకులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య సూచించారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని డిఫరెంట్లీ ఏబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గురువారం విజయ ఆనంద్ గార్డెన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి టాలెంట్ క్రికెట్ ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను ఆయన ప్రారంభించారు. పారా క్రికెటర్లతో కలిసి క్రికెట్‌ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులు క్రీడలపై దృష్టి సారించాలని, క్రీడాకారులుగా జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు, ప్రఖ్యాతులు తేవాలని అన్నారు. పారా క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని పెంపొందించి వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దే బాధ్యతను తాను తీసుకొనున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ క్రీడల్లో రాష్ట్ర దివ్యాంగ క్రీడాకారులు రాణించడం ఆనందంగా ఉందని, పారా స్పోర్ట్స్ అసోసియేషన్‌కు తాను గౌరవాధ్యక్షుడిగా ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా డిఫరెంట్లీ ఏబుల్డ్ క్రికెట్ అసోసియేషన్ హైదరాబాద్ అధ్యక్షుడు సురేందర్ అగర్వాల్ వీరయ్యకు జెర్సీని బహుకరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రబాన్ గిరి, హెడ్ కోచ్ పటేల్, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ప్రశాంత్, దివ్యాంగ క్రీడాకారులు పాల్గొన్నారు.

టాలెంట్ క్రికెట్ ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను ప్రారంభించి క్రికెట్ ఆడుతున్న రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

ఏఎస్ఓకు సత్కారం..

సరూర్‌నగర్ సివిల్ సప్లై సర్కిల్-3 శాఖ ఏఎస్ఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పుల్లయ్యను గురువారం రేషన్ డీలర్ల సంఘం రంగారెడ్డి జిలా ఆధ్వర్యంలో సర్కిల్ కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కొండ వైకుంఠం గుప్తా, రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం మల్లికార్జున గౌడ్, సంఘం సభ్యులు వరుణ్‌గుప్తా, నీళ్ల రాజ శేఖర్‌గౌడ్, పవన్, రమేశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

– చంపాపేట, ఆగస్టు 29

విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం కార్యవర్గం ప్రమాణస్వీకారం

చంపసాపేట, ఆగస్టు 29: తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మనుమయ సంఘం చంపాపేట డివిజన్ నూతన కార్యవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేసిం ది. ఈ సంఘాన్ని ఇటీవల కర్మన్‌ఘాట్ దుర్గానగర్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో ఎనుకున్నారు. నూతన అధ్యక్షుడు నారోజు రాఘవేంద్రచారి, ప్రధాన కార్యదర్శి చెన్నోజు వెంకటాచారి, కోశాధికారి నారోజు రాజుచారి, ప్రచార కార్యదర్శి చెన్నోజు విష్ణుచారిలు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి, సంఘం రాష్ట్ర కమిటీ సలహాదార్ అందోజు రవీంద్రాచారి, సంఘం చం పాపేట డివిజన్ గౌరవ అధ్యక్షుడు అందోజు దయానంద్‌చారి, అందోజు సత్యంచారి, కాజోజు బాలేశ్వరచారి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చంద్రశేఖరచారి, సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వెంకటాచారి, ఎల్బీనగర్‌లోని పలు డివిజన్ల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అనాథ విద్యార్థి గృహ అధ్యక్షుడు రాజేశ్‌కు సేవా పురస్కారం

మార్గం రాజేశ్‌కు సేవా పురస్కారం అందజేస్తున్న జనార్దన్, తదితరులు

ఆర్కేపురం, ఆగస్టు 29 : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గిడుగు రామ్మూర్తి ఫౌండేషన్, శంకరం వేదిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు మహాకవి గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలను గురువారం ఠాగోర్ స్మారక గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో సాహిత్య, సేవా రంగాల్లో సేవలు అందించిన ప్రముఖులను అవార్డులతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్, సినీ నిర్మాత కంఠంనేని రవిశంకర్ హాజరై రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అనాథ, నిరుపేద విద్యార్థులకు భోజన, వసతి, విద్యా సౌకర్యాలు కల్పించి.. వారి బంగారు భవిష్యత్‌కు అహర్నిశలు కృషి చేస్తున్న ఎల్బీనగర్‌లోని అనాథ విద్యార్థి గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్‌కు సేవా పురస్కారం 2024 ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు డా.బిక్కికృష్ణ, కాంతి కృష్ణ, విద్యాధర్, తదితరులు ఉన్నారు.

విద్యార్థి సంఘం ప్రమాణ స్వీకారోత్సవం..

హస్తినాపురంలోని సెంట్రల్ కాలనీలో నాగార్జున మోడల్ స్కూల్‌లో గురువారం విద్యార్థి సంఘం ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలలో రహస్య బ్యాలెట్ విధానంలో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించి .. విజేతలను ప్రకటిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యా సంస్థల వైస్ చైర్‌పర్సన్ గుమ్మకొండ రజనీవిఠల్‌రెడ్డి ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు బ్యాడ్జీలు, టోపీలు బహుకరించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చిన్నారుల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నా గార్జున విద్యాసంస్థల అకాడమిక్ డీన్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్‌రావు, ఇన్‌చార్జిలు, ఉపాధ్యయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– వనస్థలిపురం, ఆగస్టు 29

తెలుగు భాషా దినోత్సవం ..

బడంగ్‌పేట్ లార్డ్స్ పాఠశాలలో గురువారం తెలుగు భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు భాషా పండితులుగా, కవులుగా, రచయితలుగా, భాషా ప్రేమికులు గా మారారు. ఈ సందర్భంగా సాహితీ, కవి సమ్మేళనాలు, కథల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధాల బీరప్ప, శ్రీనివాస్‌రెడ్డి, రామిడి సంతోష్, రేఖ, తదితరులు ఉన్నారు.

– బడంగ్‌పేట్, ఆగస్టు 29

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్



కందుకూరు, ఆగస్టు 29 : విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్ అన్నారు. ధ్యాన్ జయంతి జాతీయ క్రీడల సందర్భంగా ప్రభుత్వం గురుకుల పాఠశాలలో గురువారం నిరుపేద విద్యార్థులకు రూ.20వేల క్రీడా సామగ్రిని విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు జాతీయ స్థాయికి ఎదగాలని కోరారు. జాతీయ స్థాయిలో రాణిస్తే దేశానికి గర్వకారణమని చెప్పారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యాదీశ్, ప్రధాన కార్యదర్శి బూర దిలీప్, దళితమోర్చా ప్రధాన కార్యదర్శి మంద పాండు, సంతోశ్, శ్రీశైలం, గోవర్ధన్, వరుణ్, దేవేందర్, అరుణ్, అనిల్, ప్రసాద్,మణికంఠ, వంశీ,కల్యాణ్ పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

మధు(ఫైల్)

బడంగ్‌పేట, ఆగస్టు29: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చే సుకున్నది. సీఐ నాగరాజు కథనం ప్రకారం.. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్, జిల్లెలగూడ రాఘవేంద్రనగర్‌కు చెందిన మధు(35) కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్నాడు.ఈ క్రమంలో గురువారం ఇంట్లో బెడ్ రూమ్‌లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకు న్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. మృతుడు మిధాని డిపోలో కార్మికుడిగా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కబ్జాలపై చర్యలు తీసుకోవాలని వినతి...

ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అక్రమ నిర్మాణాలు, చెరువుల కబ్జాలను తొలగించాలని కోరుతూ ఎల్బీనగర్ ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కమిటీ ప్రతినిధులు కేవీ రంగారెడ్డి, గోర శ్యాంసుందర్ గౌడ్, పిండిగ వెంకన్న, మాణిక్‌రెడ్డి, వైవీ గిరి, వెంకటేశ్ గుప్తా, పరశురాం, తదితరులు రంగనాథ్‌ను కలిసి నియోజకవర్గంలోని 16 చెరువుల్లో కబ్జాలు జరిగాయని, ప్రభుత్వ భూములు కూడా అన్యాక్రాంతం అయ్యాయని వాటిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు రెండు వారాల్లో సమీక్ష చేసి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

– ఎల్బీనగర్, ఆగస్టు 29

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సైదాబాద్, ఆగస్టు 29 : ఐఎస్ సదన్ డివిజన్, వినయ్‌నగర్ కాలనీ పార్కులో పికిల్ బాల్ కోర్టు పనులకు గురువారం స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత శంకుస్థాపన చేశా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలనీవాసులం దరూ తమ కాలనీపార్కులో పికిల్ బాల్ కోర్టును ఏర్పాటు చేయాలని కోరడంతో వారి విన్నపం మేరకు వాటికి సంబంధించిన పనులను మొదలు పెట్టామని తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా తగు చర్యలు తీసుకుంటామని ఆమె కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి వీరేంద్రబాబు యాదవ్, రాంరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి సీఎంకు వినతి

ఉప్పల్, ఆగస్టు 29 : తెలంగాణ టూరిజం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు గురువారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ టూరిజం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, బాలమ్లేష్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ రఘుప్రసాద్

ఎల్బీనగర్, ఆగస్టు 29 : పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టి.. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ రఘుప్రసాద్ అన్నారు. గురువారం ఉదయం హయత్‌నగర్ సర్కిల్‌లోని వివిధ ప్రాంతాల్లో ఆయన పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రఘుప్రసాద్ మాట్లాడుతూ.. పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సర్కిల్ పరిధిలో గార్బేజీ వర్నబుల్ పాయింట్స్‌ను ఎలిమినేట్ చేయాలని సూచించారు. నూతన పాయింట్స్ ఎలా వస్తున్నాయని, వాటిని తొలగించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు, సిబ్బందికి వివరించారు. ప్రజల్లో అవగాహన కల్పించి గార్బేజీ వర్నబుల్ పాయింట్స్ లేకుండా చేయాలని సూచించారు. స్వచ్ఛ ఆటో డ్రైవర్లు ఇంటింటికి వెళ్లి ఆటోల్లో చెత్తను సేకరించాలని ఆదేశించారు. గార్బేజీ వర్నబుల్ పాయింట్స్ కన్పించకుండా మూడు నాలుగుసార్లు చెత్తను తొలగించేలా రాంకీ వారికి టైప్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య, ఎస్‌డబ్ల్యూఎం ఉప కమిషనర్ మహ్మద్ షేక్, డీఈ నీలిమ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హయత్‌నగర్ సర్కిల్ పరిధిలో పారిశుధ్య పనులను తనిఖీ చేస్తున్న జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ రఘుప్రసాద్

ఎంబీఏ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 29: ఓయూ పరిధిలోని బీఎస్-ఎంఎస్ (కంప్యూటర్ సైన్స్-ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ డ్యుయల్ డిగ్రీ ప్రోగ్రాం) పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాము లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్ష ఫీజును వచ్చేనెల 11 లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో 18వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను అక్టోబర్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నా రు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఫార్మా కోర్సుల..

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 29: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఫార్మ్ డీ, ఆరేళ్ల ఫార్మ్ డీ అన్ని సంవత్సరాల మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షలను సెప్టెంబర్ 6 నుంచి, ఎమ్మెస్సీ (స్పోర్ట్స్ న్యూట్రిషన్), ఎమ్మెస్సీ (అప్లైడ్ న్యూట్రిషన్) కోర్సుల రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను సెప్టెంబర్ 10వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

సీపీజీఈటీ సూపర్ న్యూమరరీ సీట్లకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ షెడ్యూల్ విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 29: రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన సీపీజీఈటీ-2024 సూపర్ న్యూమరరీ సీట్లకు సర్టిఫెట్ వెరిఫికేషన్ షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు సీపీజీఈటీ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. క్యాప్, ఎన్‌సీసీ, పీహెచ్ కేటగిరీల అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ మ్యానువల్‌గా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఓయూలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో వచ్చే నెల 5వ తేదీ నుంచి ఇది జరుగుతుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు క్రమం తప్పకుండా తమ వెబ్‌సైట్‌లో చూడాలని సూచించారు.